క్లుప్తంగా

విజయరాజుకు నౌడు సంఘీభావం



విజయరాజుకు సంఘీభావం తెలిపిన నౌడు వెంకటరమణ

లింగపాలెం: చింతలపూడిలో నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును శనివారం రాష్ట్ర వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నౌడు వెంకటరమణ కలిసి సంఘీభావం తెలిపారు. ఈమేరకు ధర్మాజీగూడెంలో విజయరాజును వెంకటరమణ కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్, పార్టీ నాయకులు ఉన్నారు.

అయ్యప్ప దేవస్థానం వార్షికోత్సవాలు ప్రారంభం



అయ్యప్ప క్షేత్రంలో గోపూజా మహోత్సవాన్ని నిర్వహించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానం 11వ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, అఖండ దీపారాధన, నవగ్రహ వాస్తు యోగిని ప్రధాన మండపారాధన, కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠాపన, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈనెల 21న స్వామి వారికి భస్మాభిషేకం, లక్ష పుష్పార్చన వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ శాశ్వత చైర్మన్ కీసరి రామిరెడ్డి తెలిపారు.

పారిజాతగిరిలో విశేష పూజలు



విశేషాలంకరణలో శ్రీవేంకటేశ్వరస్వామి

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని తులసీ మాల, వివిధ రకాల పువ్వులతో సుందరంగా అలంకరించి అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి మొక్కుబడులు, ముడుపులు చెల్లించుకున్నట్లు ఈవో మానికల రాంబాబు తెలిపారు. భక్తులకు కట్టే జయబాబు కుటుంబసభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు దాతలకు శ్రీస్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.


ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక అధికారులు

జంగారెడ్డిగూడెం: అగ్నిమాపక వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. అగ్నిమాపక అధికారి జి.అబ్రహం ఆధ్వర్యంలో స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించారు. పట్టణానికి చెందిన నవభారత్ ఫ్యాక్టరీ సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అగ్నిమాపక సిబ్బంది చేపట్టిన అగ్నిప్రమాద నిరోధక చర్యలను తిలకించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్లు కె.శిరీష, నగేష్

ఉంగుటూరు: ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో కొత్త ఉంగుటూరులో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. గ్రామంలోని 150 మంది ఈ వైద్యశిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ కస్తూరి శిరీష, దెందులూరు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ నగేష్ వైద్యసేవలు అందజేశారు. ఆసుపత్రి సిబ్బంది అంజాద్‌బేగ్, కృష్ణకుమారి సేవలు అందజేశారు.

అట్టహాసంగా విజయరాజు నామినేషన్

లింగపాలెం: చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు నామినేషన్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా సాగింది. తొలుత విజయరాజు లింగపాలెం మండలం వలసపల్లి అడ్డరోడ్డు వద్ద శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా ధర్మాజీగూడెం నుంచి మఠంగూడెం, లింగపాలెం మీదుగా చింతలపూడి తరలివెళ్లారు. కార్లు, బైక్‌లతో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. లింగపాలెం మండలం నుంచి భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చింతలపూడికి తరలి వెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. లింగపాలెంలో పార్టీ సీనియర్ నేత బీవీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో విజయరాజు, సునీల్‌కుమార్‌కు భారీ గజమాలతో బాణసంచా కాల్పుల నడుమ ఘనస్వాగతం పలికారు. బీవీఎస్‌రెడ్డి గెస్ట్ హౌస్ నందు ఉదయం 10.53 గంటలకు విజయరాజు నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతనం ర్యాలీగా చింతలపూడి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్లు ఉప్పలపాటి వరప్రసాద్, రెడ్డిన శ్రీను, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు ,గ్రామ సర్పంచ్‌లు చల్లగుళ్ల రవిబాబు, తాడేపల్లి శాంతారావు, కట్టుబోయిన రమేష్, కొత్తూరి మౌనిక రమేష్, పానుగంటి పద్మజరాము, డి.రవీంద్ర, పి ప్రసాద్, పార్టీ ముఖ్యనాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, మోరంపూడి జగన్, బి ప్రభాకరరెడ్డి, రావి కొండయ్య, ఏపూరి సూరిబాబు, ఇనుగంటి సతీష్, కోటగిరి హరీష్, మందలపు నరసింహారావు, ఎం.చంటియ్య, జి సత్యన్నారాయణ, కె ఆనంద్, కోటగిరి ధీరాజ్, బి సుబ్బారావు, పి వేమనరెడ్డి, రఘు, ఎం.సుమన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌కు లింగపాలెంలో ఘనస్వాగతం పలికిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



లింగపాలెం మండలం నుంచి బైక్‌లు, కార్ల ర్యాలీగా చింతలపూడి తరలివెళుతున్న దృశ్యం



బీవీఎస్ రెడ్డి గెస్ట్‌హౌస్‌లో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేస్తున్న విజయరాజు



కామవరపుకోట నుంచి చింతలపూడి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

కామవరపుకోట: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు నామినేషన్ కార్యక్రమానికి కామవరపుకోట మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో చింతలపూడి శనివారం తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ మిడతా రమేష్‌బాబు, ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ కేసరి సరితారెడ్డి, నూజివీడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గొర్రుముచ్చు గోపాల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల్లో ర్యాలీగా తరలివెళ్లారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులకు కృతజ్ఞతలు : విజయరాజు



ర్యాలీగా వెళుతున్న విజయరాజు, పార్టీ శ్రేణులు

చింతలపూడి: తన నామినేషన్ కార్యక్రమానికి చింతలపూడి తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఇదే ఉత్సాహం మే 13 వరకు కొనసాగించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. తాను గెలిస్తే చింతలపూడిని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదేవిధంగా రహదారులు, చింతలపూడి ఎత్తిపోతల పథకం సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.

మానవత ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



కొయ్యలగూడెం గణేష్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: మానవత మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గణేష్ సెంటర్లో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని మానవత శాఖ మాజీ అధ్యక్షుడు ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జూన్ ఆఖరి వరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఎన్ స్వామి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతలకు మంత్రి పరామర్శ

ద్వారకాతిరుమల: నామినేషన్ ర్యాలీలో పాల్గొని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ముగ్గురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత శనివారం పరామర్శించారు. వనిత నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం యర్నగూడెం నుంచి గోపాలపురం వరకు భారీ బైక్ ర్యాలీ జరిగిన విషయం తెలిసిందే. అయితే ర్యాలీలో పాల్గొన్న నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన మిర్యాల రాంబాబు, నల్లజర్ల గ్రామానికి చెందిన కలపాల గణేష్ బాబు, దేవరపల్లి మండలం కురుకూరు గ్రామానికి చెందిన పల్లపు అబ్బులు వేర్వేరు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో రాజానగరం జీఎస్ఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాంబాబును, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గణేష్ బాబును, సాయి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అబ్బులును వనిత శనివారం పరామర్శించారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆ తరువాత వైద్యులతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకునేలా వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని పార్టీ నేతలకు సూచించారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి వనిత

మూడోరోజు మూడు నామినేషన్లు

చింతలపూడి: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా మూడోరోజు చింతలపూడి అసెంబ్లీకి శనివారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి కె అద్దయ్య తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కంభం విజయరాజు ఉదయం 10.53 గంటలకు నామినేషన్ దాఖలు చేయగా, డమ్మీ అభ్యర్థిగా ఆపార్టీకి చెందిన కంభం శామ్యూల్ ప్రణయ్ తేజ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కె అద్దయ్యకు అందజేశారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థిగా వెంపా దుర్గారావు నామినేషన్ దాఖలు చేశారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను సెక్రటరీకి అందిస్తున్న వలంటీర్లు

కుక్కునూరు: కుక్కునూరు సచివాలయ పరిధిలోని 7గురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయ సెక్రటరీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న తమపై చంద్రబాబు చేసిన అసత్య ఆరోపణలను నిరసిస్తూ వలంటీర్ విధులకు రాజీనామా చేసినట్లు చెప్పారు. తమపై దుష్ప్రచారం చేసిన చంద్రబాబు ఈ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇకనుంచి వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. రాజీనామా పత్రాలు సమర్పించిన వారిలో సోడే అశ్విని, దడిదాకుల దుర్గ, జెడ్డి రఘుబాబు, పైదా బుచ్చయ్య, ముయ్యబోయిన శ్రీమంత్, వెట్టి రాంబాబు, అట్టి వెంకన్న తదితరులు ఉన్నారు.

‘కామేష్ కుటుంబానికి అండగా ఉంటాం’



కామేష్ కుటుంబ సభ్యులతో తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి

కుక్కునూరు: మండలంలోని గుండంబోరు వైఎస్సార్‌సీపీ నాయకుడు మామిళ్ల కామేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు. శనివారం వింజరం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బాలరాజు దంపతులు కామేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామేష్ పార్టీకి ఎనలేని సేవలందించారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఇకపై కామేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని బాలరాజు, రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు.

సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి



రికార్డులను తనిఖీ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

చింతలపూడి: చింతలపూడి సబ్‌జైలును జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మధుబాబు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌జైలులో ఉన్న ముద్దాయిల కేసుల గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి అందుతున్న ఆహారం, వసతి, వైద్యం, ఆరోగ్య సదుపాయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మధుబాబు మాట్లాడుతూ ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేకపోతే అలాంటి వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు.

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోండి

మే 11న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు కోరారు. లోక్‌అదాలత్‌లో క్రిమినల్, చెక్‌బౌన్స్, బ్యాంక్ బకాయి రికవరీ కేసులు, ప్రోనోట్, భూ తగాదా ప్రీ లిటిగేషన్ కేసులు, రాజీ చేసుకోవచ్చని తెలిపారు. వివరాల కోసం న్యాయవాదులను, కోర్టు సిబ్బందిని, పోలీస్ వారిని సంప్రదించాలన్నారు. జడ్జి మధుబాబు వెంట జైలు ప్యానెల్ న్యాయవాదులు ఏసు పాదం, డేవిడ్ రాజు, నిర్మల కుమారి, పారాలీగల్ వలంటీర్ అక్బర్ అలీ, జైలు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సాంబశివ రావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

పెదవేగి : అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టడంతో మోటారు సైక్లిస్టుకు తీవ్రగాయాలయ్యాయని పెదవేగి ఎస్సై వి రాజేంద్రప్రసాద్ చెప్పారు. పోలీసులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రపురం శివారు వలసపల్లి అడ్డ రోడ్డు నుంచి యంట్రపు శివ శనివారం మోటార్ సైకిల్‌పై విజయరాయి వెళ్తుండగా అతన్ని వెనుక నుంచి లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. తీవ్రగాయాలైన శివను అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బాధితుడికి కాలు విరిగింది. ఏలూరు ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు.

చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజుకు అభినందనలు



చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజుతో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం

దెందులూరు: చింతలపూడి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును శనివారం దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం సత్కరించి అభినందించారు. జెడ్పీటీసీ లీలానవకాంతంకు స్వయాన చిన్నాన్న విజయరాజు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా విజయరాజును ఆమె మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. చింతలపూడి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ ఉన్నారు.

ఇక వార్ వన్‌సైడే..



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి వనిత



వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ నింపిన వనిత నామినేషన్ ర్యాలీ

- వనితమ్మ ప్రజాభిమానాన్ని చూసి కుదేలైన కూటమి నేతలు
- విజయోత్సవ ర్యాలీకి సిద్ధం అంటున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ద్వారకాతిరుమల: గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత నామినేషన్‌కు వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూసి కూటమి నేతలు కుదేలయ్యారు. వివరాల్లోకి వెళితే. మంత్రి వనిత శుక్రవారం యర్నగూడెంలోని క్యాంపు కార్యాలయం నుంచి గోపాలపురం తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ర్యాలీలో ఊహించిన దానికంటే వేల సంఖ్యలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొని, దారి పొడవునా పూలవర్షం కురిపించారు. జనసంద్రంగా మారిన రహదారులను, అడుగడుగునా వనితమ్మకు పడుతున్న బ్రహ్మరథాన్ని చూసిన కూటమి నేతలకు నోటి మాట రావడం లేదు. దీంతో వార్ వన్‌సైడ్ అయ్యిందంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు ఫుల్‌జోష్‌లో ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు అన్ని వర్గాల వారికి సక్రమంగా అందడంతో జగనన్నను మళ్లీ ఆశీర్వదించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు అన్నారు. మంత్రి వనిత నామినేషన్ ర్యాలీ కన్నుల పండువగా జరిగిందని, దీన్ని విజయోత్సవ ర్యాలీలాగా ఆయన అభివర్ణించారు. ఈ నామినేషన్ కార్యక్రమం తరువాత నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యిందని, వనితమ్మ విజయం ఇక తథ్యమన్నారు. వనితమ్మ భారీ మెజారిటీ సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి ద్వారకాతిరుమల మండలం నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే వనితమ్మ విజయోత్సవ ర్యాలీకి మేము సిద్ధమని పార్టీ శ్రేణులు అంటున్నారు.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు

ఏలూరు రూరల్ : రైతులు పండించిన పంట మొత్తాన్ని త్వరిగతిన కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్కే అబిబ్ బాషా అన్నారు. శనివారం ఆయన ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో ధాన్యం సేకరణ, రైతు భరోసా కేంద్రంలో ధాన్యం నాణ్యత పరిశీలనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం కళ్లాల్లో రైతులను కలిసి దిగుబడి, నాణ్యత విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వం సాగునీటి విడుదల, విత్తనాలు పంపిణీ, ఎరువులు సరఫరాపై పక్కా ప్రణాళికతో పని చేయడం వల్లే రైతులు ఆశించిన దిగుబడి సాధించారని అబిబ్‌బాషా చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతమైందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. శివారు గ్రామాల్లో ధాన్యం సేకరించేందుకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సహాయ సంచాలకులు వై.సుబ్బారావు, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఎంఏఓ జీవన సంధ్య, వీఏఏ వినోద్‌కుమార్ ఉన్నారు.